క్లుప్తంగా

నాడు-నేడు పనుల పరిశీలన

రొంపిచెర్ల: ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు పథకం పనులను వేగవంతం చేయాలని జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన రొంపిచెర్ల ఆదర్శ పాఠశాల, బండకిందపల్లె యూపీ పాఠశాలలో తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగానికి కూడా అధిక ప్రాధాన్యత ఇస్తోందని, నాడు-నేడుతో స్కూళ్ల రూపురేఖలు కార్పొరేట్ స్కూళ్ల కంటే మిన్నగా తీర్చిదిద్దుతోందన్నారు. మోడల్ స్కూల్ పనులను పూర్తి చేసి త్వరితగతిన భవనాలను అందుబాటులోకి తేవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేంద్ర, ఎంఈఓలు ఇందిర, శ్రీనివాసులు, సర్పంచులు ఇబ్రహీంఖాన్, అన్సర్‌బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు కమలాకర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, కరీముల్లా, హరికృష్ణారెడ్డి, శ్రీనాధనాయుడు, ఆశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి బోరుకు మరమ్మతులు


మరమ్మతుల అనంతరం బోరు నుంచి వస్తున్న నీరు

సోమల: మండలంలోని నెల్లిమంద పంచాయతీ కంచెంవారిపల్లెలో గ్రామ తాగునీటి బోరు కాలిపోయింది. ఇది తెలుసుకున్న సర్పంచ్ చంద్రకళ మరమ్మతులు చేయించి తాగునీటి సమస్యను తీర్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేత వెంకటరమణ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత తప్పనిసరి


తుగడంవారిపల్లెలో మధ్యాన్న భోజనం నాణ్యతను పరిశీలిస్తున్న ఎంఈఓ శివరత్నమ్మ

సోమల: జగనన్న గోరుముద్ద పథకం కింద విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యతా ప్రమాణాలతో ఉండాలని, అలాగే మెనూ విధిగా పాటించాలని ఎంఈఓ-2 శివరత్నమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని తుగడంవారిపల్లె ప్రాథమికోన్నత పాఠశాల, నంజంపేట ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా పాఠ్యాంశాలు బోధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు.

అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు


అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఆర్డీఓ శివయ్య

పలమనేరు: పలమనేరు డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం ఆర్డీఓ శివయ్య, ఐసీడీఎస్ పీడీ నాగశైలజతో కలిసి తన కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. పలమనేరు ప్రాజెక్టులో మూడు పోస్టులకు 14మంది, బైరెడ్డిపల్లెకు సంబంధించి 3 పోస్టులకు ఐదుగురు, పుంగనూరులో ఆరు పోస్టులకు 29 మంది, బంగారుపాళెంలో మూడు పోస్టులకు ఆరుగురు, కుప్పంలో 2 పోస్టులకు ఇద్దరు, శాంతిపురం మండలానికి సంబంధించి ఐదుగురు హాజరయ్యారు. ఇంటర్వ్యూ ఫలితాలను త్వరలో వెల్లడించనున్నట్టు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆయా ఐసీడీఎస్ ప్రాజెక్టుల సీడీపీఓలు హాజరయ్యారు.

తొలి రోజు నామినేషన్లు నిల్

శాంతిపురం: మండలంలోని 3 గ్రామ పంచాయతీలలో వార్డు ఉప ఎన్నికలకు తొలి రోజు మంగళవారం నామినేషన్లు దాఖలు కాలేదు. మఠం, కడపల్లె పంచాయతీలలోని 10వ వార్డులకు, దండికుప్పం పంచాయతీలోని 3వ వార్డుకు ఉప ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

చేసిందంతా చేసి మంత్రిని విమర్శించడమా?

- పలమనేరు వైఎస్సార్‌సీపీ నాయకుల మండిపాటు

పలమనేరు: పుంగనూరులో చేసిందంతా చేసి నెపాన్ని వైఎస్సార్ సీపీపై నెట్టడం..అంతేకాకుండా మంత్రిని టార్గెట్ చేస్తూ స్థానిక టీడీపీ నాయకులు విమర్శించడం విడ్డూరంగా ఉందని పట్టణ వైఎస్సార్‌సీపీ నాయకులు మండిపడ్డారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ, ఆస్పత్రి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు కమాల్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు మాట్లాడారు. పుంగనూరులో రెచ్చగొట్టి, గొడవలు చేయించింది చంద్రబాబేనన్నారు. అయితే దీనిని పక్కనబెట్టి మంత్రి పెద్దిరెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీసులపై దాడి చేసిందెవరో రాష్ట్రం మొత్తానికి తెలిసినా ఇక్కడి టీడీపీ నాయకులు మాత్రం అనవసరంగా నిందారోపణలు చేస్తూ, నోరు పారేసుకుంటే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.

గడప గడపలో ఆదరణ

- పార్టీలకతీతంగా టీడీపీ వారికి కూడా పథకాల ఫలాలు
- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే వెంకటేగౌడ


లబ్ధిదారులకు సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

పెద్దపంజాణి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరుతుండడంతో గ్రామాల పర్యటనలో తమకు అపూర్వ ఆదరణ లభిస్తోందని ఎమ్మెల్యే వెంకటేగౌడ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని రామాపురం, గడ్దూరు, జంగాలపల్లె, నిడిగుంటలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పలకరించారు. నాలుగేళ్లలో ఆయా కుటుంబాలు పొందిన వివిధ పథకాల లబ్ధిని సంక్షేమ బావుటా బుక్‌లెట్లతో వివరించారు.

ఎమ్మెల్యే దృష్టికి సమస్యలు

గడ్దూరులో మంచినీటి సమస్య తీర్చాలని, మురుగునీటి కాలువలు నిర్మించాలని ఎమ్మెల్యేని కోరారు. అలాగే జంగాలపల్లెకు పక్కా రోడ్డు వేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వం పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం వాటి ఫలాలను అందుకుంటున్నారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దీనికి భిన్నమైన పరిస్థితి ఉండేదని వివరించారు. గడప గడపకు కార్యక్రమంలో ప్రజల నుంచి లభిస్తున్న స్పందనే దీనికి నిదర్శనమని అన్నారు. అర్హత ఉన్నా సాంకేతిక కారణాలతో సంక్షేమ పథకాలు పొందలేకపోతున్నవారిని గుర్తించి, వాటిని అందివ్వాలన్నదే తమ ప్రభుత్వం ఉద్దేశమని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికలలో ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నినా, మభ్యపెట్టినా అలాంటి వారిని నమ్మి మోసపోవద్దని, సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. నిడిగుంట జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డెప్ప, జెడ్పీటీసీ సుష్మకీర్తి, పెద్దపంజాణి మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బాగారెడ్డి, వైస్ ఎంపీపీ జీడీ బాబు, పలమనేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, సింగిల్‌విండో మాజీ చైర్మన్ శంకరప్ప, కో-ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, మండల రైతు సంఘం అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ పృథ్వి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు హరినాథ్, ఎంపీడీఓ భాస్కర్, ఏఎంసీ డైరెక్టర్లు ఎర్రబల్లి శ్రీనివాసులు, సురేష్, స్థానిక సర్పంచులు సుబ్రమణ్యం రెడ్డి, అర్చన, ఎంపీటీసీ గురుమూర్తి, ఎస్‌హెచ్ఆర్‌సీ(ఆర్‌టీఐ) ఏపీ ప్రెసిడెంట్ ఆంజప్ప, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, మాకయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.


నాటిన మొక్కకు నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే

నేడు గడప గడపకు..

ముదరంపల్లె, గోనుమాకులపల్లె, చామనేరు, బండకుంట, కొత్తూరు గ్రామాలలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వెంకటేగౌడ నిర్వహిస్తారు.

హరో హర
గుడివంకలో నేడు ఆడికృత్తిక వేడుకలు


కావళ్లతో వస్తున్న భక్తులు, (ఇన్‌సెట్) ప్రత్యేక అలంకరణలో వళ్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి

గుడుపల్లె: మండలంలోని గుడివంక ఆలయంలో బుధవారం ఆడికృత్తిక వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఐదు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ వళ్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి బ్రహ్మోత్సవాలకు భక్తులు పోటెత్తుతున్నారు. మంగళవారం ఆలయంలో హరో హర..వేల్ మురుగా అని నామస్మరణతో తరలి వచ్చిన భక్తులు కావడి మొక్కులు చెల్లించారు. ఆడి నెల ప్రారంభం నుంచి వయోభేదం లేకుండా ఉపవాస దీక్షలతో భక్తులు కావళ్లతో వస్తున్నారు. ఇక, గుడివంక గంగాధరేశ్వరస్వామి ఆలయాన్ని ఆడికృత్తిక వేడుకలను ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు చేశారు

ఉయ్యాలసేవ

వళ్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామికి మంగళవారం ఉయ్యాలసేవ ఘనంగా నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి, సాంప్రదాయిక మంగళ వాయిద్యాల నడుమ ఈ సేవను వేద పండితులు నిర్వహించారు. ప్రత్యేక పుష్పాలంకరణలో స్వామి వారు భక్తులను అనుగ్రహించారు.

ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు

బుధవారం పెద్ద ఎత్తున రానున్న భక్తులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయం బయట నుంచి దర్శనం వరకు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఆలయం ఎదుట కావడి మొక్కుల చెల్లింపు అనంతరం భక్తులు స్వామి వారి దర్శనానికి వెళ్లేలా క్యూలను ఏర్పాటు చేశారు.

ప్రత్యేక బస్సులు

కుప్పం నుంచి గుడివంక ఆలయానికి 20 ప్రత్యేక బస్సులు నడపడానికి ఏర్పాట్లు చేశారు. ప్రతి 10 నిమిషాలకో బస్సు చొప్పున నడిచేలా చర్యలు తీసుకున్నారు. కేజీఎఫ్, విజలాపురం నుంచి కూడా ప్రత్యేక బస్సులు నడుపుతారు. దీంతో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా సరిహద్దు ప్రాంతాల వరకు బస్సులు ఉంటాయి.

టీఎస్ అగ్రహారంలో..

పలమనేరు: బుధవారం ఆడికృత్తిక సందర్భంగా స్థానిక టీఎస్ అగ్రహారంలోని సుబ్రమణ్యస్వామి ఆలయంలో కావడి మొక్కుల చెల్లింపు, ప్రత్యేక పూజలను నిర్వహించనున్నట్టు గ్రామస్తులు తెలిపారు. ఆలయం వద్ద భక్తుల కోసం తాత్కాలిక పుష్కరిణి, అన్నదాన కార్యక్రమాల ఏర్పాట్లను ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్ రెడ్డి, గ్రామపెద్దలు మంగళవారం పరిశీలించారు.

నేడు కల్యాణోత్సవం

సదుం: స్థానిక వళ్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ఆడికృత్తిక ఉత్సవాల్లో భాగంగా బుధవారం కల్యాణోత్సవం నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. భక్తులకు ఆలయం వద్ద అన్నదానం చేయనున్నట్టు చెప్పారు.

అర్హుల చెంతకు సంక్షేమ ఫలాలు


బిజిగానిపల్లెలో లబ్ధిదారులకు సంక్షేమ బావుటా బుక్‌లెట్లను ఇస్తున్న ఎమ్మెల్సీ భరత్

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్సీ భరత్

గుడుపల్లె: అర్హులైన పేదల చెంతకే ప్రభుత్వ పథకాల ఫలాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేరుస్తున్నారని వైఎస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్ అన్నారు. మంగళవారం గుడుపల్లె గ్రామ పంచాయతీ బిజిగానిపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. గ్రామంలోని 85 కుటుంబాలను కలిసి మాట్లాడారు. నాలుగేళ్ల కాలంలో ఆయా కుటుంబాలు పొందిన పథకాల లబ్ధిని సంక్షేమ బావుటా బుక్‌లెట్లతో వారికి వివరించారు. పథకాలను సద్వినియోగం చేసుకుని వారెలా జీవన ప్రమాణాలను మెరుగు పరచుకున్నారో అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ముందుకు పోవాలనే ఉద్దేశంతో జగనన్న పలు పథకాలను అమలు చేస్తున్నారన్నారు.

ఎమ్మెల్సీ దృష్టికి సమస్యలు

గ్రామంలోని సీసీ రోడ్లకు ఇరువైపులా మురుగు కాలువలు నిర్మించాలని, ఇళ్ల నుంచి వృథా నీరు వాటిల్లో కలిసేలా చేయాలని మహిళలు ఎమ్మెల్సీని కోరారు. ప్రతి ఇంటికీ తాగు నీటి కుళాయిలు ఏర్పాటు చేయాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో వచ్చే నిధులతో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని ఆయన వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి, సింగిల్‌విండో చైర్మన్ క్రిష్ణమూర్తి, సర్పంచులు చెన్నరాయన్, రామమూర్తి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించండి

సోమల: మండలంలోని అన్నెమ్మగారిపల్లె పంచాయతీ రెడ్డివారిపల్లెలో మంగళవారం పెద్ద ఉప్పరపల్లె పశువైద్యాధికారి చందనప్రియ ఆధ్వర్యంలో పశువులకు ముద్ద చర్మ వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఆమె మాట్లాడుతూ, ఈ నెల 1 నుంచి ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పశువులకు టీకాలు వేస్తున్నట్టు చెప్పారు. ముద్ద చర్మ వ్యాధి గ్రస్త పశువులకు చర్మంపై బొబ్బలు రావడం, పాల దిగుబడి తగ్గడం, కాళ్ల వాపు రావడం, అధిక జ్వరం, వ్యాధి నిరోధకశక్తి క్షీణించడం ఈ వ్యాధి లక్షణాలని వివరించారు. ఇలాంటి లక్షణాలు పశువుల్లో కనిపిస్తే తమ సిబ్బందికి తెలియజేయాలన్నారు. టీకాలు వేయడం వల్ల పశువుల్లో పాల దిగుబడి తగ్గుతుందన్న అపోహ వీడాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది రమణ, బాలక్రిష్ణ, రామకృష్ణ పాల్గొన్నారు.


రెడ్డివారిపల్లెలో టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి చందనప్రియ

టీకాలతో వ్యాధుల నుంచి రక్షణ

బైరెడ్డిపల్లె : ఐదేళ్లలోపు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలను తప్పనిసరిగా వేయించాలని తీర్థం, బైరెడ్డిపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారులు విజయ్‌చంద్ర, అరుణ్‌కుమార్ కోరారు. మండలంలోని బురిశెట్టిపల్లె, పెద్దచల్లారగుంటలో మంగళవారం మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ, చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడానికి ప్రభుత్వం ప్రతి నెలా ఆరురోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. టీకాలు వేయిస్తే వ్యాధుల నుంచి రక్షణ కవచంగా పనిచేస్తాయన్నారు. ఆరోగ్య సిబ్బంది ప్రతి గ్రామంలో ఇంటింటా సర్వే చేసి టీకాలు వేస్తున్నారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే నులిపురుగుల నివారణ కోసం ఈ నెల 10న మాత్రలు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్లు శ్రీదేవి, సావిత్రమ్మ, సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.


బురిశెట్టిపల్లెలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

అభివృద్ధికే సాంకేతిక పరిజ్ఞానం

గుడుపల్లె: శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి కోసమే సరైన రీతిలో వినియోగించుకోవాలని, లేదంటే విపరిణామాలు చవిచూడాల్సి వస్తుందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్, అప్‌కాస్ట్ జిల్లా కో-ఆర్డినేటర్ భువనేశ్వరి అన్నారు. మంగళవారం హిరోషిమా, నాగసాకి డేను నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ, 1945లో హిరోషిమా, నాగసాకిపై అమెరికా చేసిన అణుబాంబు దాడుల వల్ల ప్రజలు వేలాది మంది చనిపోయారని, అణు ధార్మిక దుష్పరిణామాలు ఇప్పటికీ అక్కడి ప్రజలు చవిచూస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అధ్యాపకులు పాల్గొన్నారు.


ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులతో ప్రిన్సిపల్ భువనేశ్వరి

పరిశుభ్రతపై పంచాయతీల దృష్టి

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు పరిశుభ్రతపై దృష్టి సారించాలని ఎంపీపీ సురేంద్రనాధరెడ్డి కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ పోస్టర్లను విడుదల చేసి ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో శుద్ధజలం అందేలా చూడాలని, డంపింగ్ యార్డులవద్ద తడి, పొడి చెత్త వేరుగా ఉంచాలన్నారు. పారిశుధ్యం మెరుగు పరచాలన్నారు. ప్రతి పంచాయతీ అవార్డు అందుకునే దిశగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ రాజశేఖరబాబు, ఎంఈఓలు సిద్ధరామయ్య, తాతయ్య, దామోదర్, ప్రభాకర్, గోవర్ధన్, నాగిరెడ్డి, గిరి తదితరులు పాల్గొన్నారు.


పులిచెర్లలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం


ల్యాబ్‌ను పరిశీలిస్తున్న జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు

బైరెడ్డిపల్లె: సీజనల్ వ్యాధుల విషయంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు ఆదేశించారు. స్థానిక పీహెచ్‌సీని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ల్యాబ్‌లోని పరికరాలను, రక్తనమూనాలు పరిశీలించారు. వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారులు జయశంకర్, శ్రీనివాసులురెడ్డి, సీహెచ్ఓ అనూరాధ, ల్యాబ్ టెక్నీషియన్ జిలానీ, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం


మాట్లాడుతున్న పీఈఎస్ ఆస్పత్రి సూపరింటెండెంట్ సుబ్రమణ్యం

గుడుపల్లె: తల్లి పాలే బిడ్డలకు ఎంతో శ్రేష్టమని పీఈఎస్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రమణ్యం అన్నారు. మంగళవారం పీఈఎస్ ఆసుపత్రి ఆవరణలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, వారం రోజులుగా ర్యాలీలు, సమావేశాలు నిర్వహించి తల్లి పాల వారోత్సవాలపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో కుప్పం ఐసీడీఎస్ పీఓ అరుణ, వైద్యులు, అధ్యాపకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పూల మార్కెట్ అభివృద్ధికి కృషి

వి.కోట: పూలమార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక వ్యాపారస్తులు, కమిటీ డైరెక్టర్లతో కలిసి పూల మార్కెట్‌ను సందర్శించారు. సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించి ఆయన మాట్లాడారు. పూలమార్కెట్‌కు చాలా ఏళ్లుగా సరైన రోడ్ల సౌకర్యం లేకపోవడంతో రైతులు పలు ఇబ్బందులు పడుతున్నట్లు ఎమ్మెల్యే వెంకటేగౌడ దృష్టికి వచ్చిందన్నారు. ఆయన స్పందించి ఉన్నతాధికారుల సహకారంతో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆంజప్ప, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పీఎస్.నాగరాజు, సూపర్‌వైజర్ శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మామిడి రైతులకు శిక్షణ

రామకుప్పం: మామిడిలో కోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలు,కొమ్మల కత్తిరింపుపై జిల్లా ఉద్యానశాఖ ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కుప్పం ఉద్యాన అధికారి డింపు ప్రియ తెలిపారు. కెంపసముద్రం సమీపంలోని రైతు సైపుల్లా మామిడి తోటలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్టు చెప్పారు. తిరుపతి నుంచి శాస్త్రవేత్తలు హాజరవుతారని, మామిడి రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విరూపాక్షి మారెమ్మకు ప్రత్యేకపూజలు



పుంగనూరు: పట్టణంలోని శ్రీవిరూపాక్షి మారెమ్మకు మంగళవారం రాహుకాల పూజలు చేశారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు నేతిదీపాలు, చల్లముద్ద పెట్టి మొక్కులు చెల్లించారు.

కల్యాణ వైభోగమే..!

- కనుల పండువగా షణ్ముఖస్వామి కల్యాణోత్సవం


కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేద పండితులు

చౌడేపల్లె: స్థానిక బజారువీధిలోని శ్రీ అభీష్టద మృత్యుంజయేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం శ్రీ వళ్లీ దేవసేన సమేత శ్రీషణ్ముఖ సుబ్రమణ్యస్వామికి కనుల పండువగా కల్యాణోత్సవం నిర్వహించారు. ప్రధానఅర్చకులు రాజశేఖర దీక్షితులు, కుమారస్వామి, మహేష్ స్వామి ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా రంగురంగుల పూలతో ముస్తాబు చేశారు. తొలుత స్వామివారికి ప్రత్యేక పూజార్చనలు, అభిషేకాలు నిర్వహించారు. హోమం చేశారు. భక్తజన సందడి నడుమ కళ్యాణోత్సవం నిర్వహించారు. నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. పలువురు ఉభయదారులు పాల్గొన్నారు.

భరణి కావడి మొక్కులు చెల్లింపు

పసుపు రంగు దుస్తులు ధరించి, డప్పు వాయిద్యాల హోరు నడుమ భరణి కావిళ్ల భక్తులు హరోం...హరా అని నామస్మరణ చేస్తూ ఊరేగింపుగా ఆలయానికి వచ్చారు. కొందరు భక్తులు నాలుక, నోటిలో త్రిశూలం గుచ్చుకుని మొక్కులు చెల్లించారు.


నాలుకపై త్రిశూలం గుచ్చుకుని కావడి మొక్కు చెల్లించేందుకు వెళ్తున్న భక్తులు

పట్టువస్త్రాలు సమర్పణ


సదుం: పట్టువస్త్రాలు తీసుకువస్తున్న పెద్దిరెడ్డి దంపతులు

సదుం: స్థానిక వళ్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తరఫున వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు పెద్దిరెడ్డి రేణుకమ్మ దంపతులు మంగళవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం తీర్థ, ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో పెద్దిరెడ్డి జశ్వంత్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, కృష్ణారెడ్డి, సర్పంచ్ నారాయణరెడ్డి, మల్‌రెడ్డి, శివారెడ్డి, రమేష్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, కమ్మిరెడ్డి, వెంకటరమణారెడ్డి, బాబు పాల్గొన్నారు.

వేడుకగా భరణి

ఆలయంలో భరణి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి అభిషేకాలు, పూజలు, హోమాలు నిర్వహించారు. భక్తులు దర్శించుకుని కావడి మొక్కులు చెల్లించారు. పీలేరుకు చెందిన గురు కుటుంబ సభ్యులు స్వామి వారికి రూ. 40 వేల విలువ చేసే కుక్కుట ధ్వజం వెండి ఆభరణాన్ని సమర్పించారు.


ప్రత్యేకాలంకారంలో స్వామి అమ్మవార్లు


పట్టువస్త్రాలు సమర్పిస్తున్న స్వాతిబాల దంపతులు

102 ఇ.రామిరెడ్డిగారిపల్లెలో..

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని 102 ఇ.రామిరెడ్డిగారిపల్లె(ఎలకబైలు)లో సుబ్రమణ్యస్వామి ఆలయంలో ఆడికృత్తిక మహోత్సవాలు పురస్కరించుకుని మంగళవారం ఆ గ్రామ సర్పంచ్ స్వాతిబాల పట్టు వస్త్రాలను సమర్పించారు. మూడు రోజుల పాటు ఆడికృత్తిక వేడుకలు నిర్వహిస్తారు.భక్తులు కావడి మొక్కులు చెల్లిస్తారు. కార్యక్రమంలో హర్షవర్ధన్‌రెడ్డి, గంగిరెడ్డి, మోహన్‌రెడ్డి, చంద్రారెడ్డి, బాబురెడ్డి, రామ్మూర్తి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

మండలానికి రూ.2 కోట్లు మంజూరు

రొంపిచెర్ల: మండలానికి ప్రభుత్వం అభివృద్ధి పనులకు రూ.2 కోట్ల నిధులను మంజూరు చేసిందని జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, మురుగునీటి కాలువల పనులు పూర్తి చేయాలన్నారు. నిధుల సమస్య లేదని, ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాల్లో పర్యటించి, పనులు గుర్తించి, ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపితే కలెక్టర్ ఒక రోజు వ్యవధిలోనే మంజూరు చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేంద్ర, సర్పంచులు ఇబ్రహీంఖాన్, నాగిరెడ్డి, సుధారాణి, జీవలత, హేమలత, ఏఈ ఉమామహేష్, సచివాలయ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులపై మాట్లాడుతున్న జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి

'సంపూర్ణ భగవద్గీత యజ్ఞం' ప్రారంభం

పలమనేరు: స్థానిక పాతపేట శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో 18 రోజుల సంపూర్ణ భగవద్గీత యజ్ఞం కార్యక్రమం మంగళవారం మొదలైంది. పరమేశ్వరి ధ్యాన యోగ నిర్వాహకులు మాట్లాడుతూ, భగవద్గీత పారాయణాన్ని వింటే పుణ్యం సిద్ధిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పరశురాం, సుబ్రమణ్యం, పురుషోత్తం, హరినాథ్, జయ కిశోర్, భక్తులు పాల్గొన్నారు.


ఆలయంలో నిర్వహిస్తున్న సంపూర్ణ భగవద్గీత పారాయణం